PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083

ఆదివారం 19-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :46 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

### పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక



పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. 2లో ▶

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'..: అమిత్ షా

### రోడ్లు బాగు చేద్దామనుకుంటే రండి

### మజుందార్ షా పోస్ట్‌కు డికె సమాధానం



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. 2లో ▶




## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు



**అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు.

పేజి 2లో ▶

**తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు.**

# సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

## సీఎం రేవంత్‌రెడ్డి

- సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం సమావేశమయ్యారు.
- కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.
- అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని సూచించారు.
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని హితవు పలికారు.
- అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు.



హైదరాబాద్: పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. "కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలి" అని సీఎం ఆదేశించారు.

# అమీన్ పీర్ దర్గా ఉర్సు

## మహోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

- ముఖ్యమంత్రిని కలిసిన దర్గా పీఠాధిపతి
- నవంబర్ 5 నుంచి 10 వరకు ఉర్సు ఉత్సవాలు
- ఏర్పాట్లపై సీఎం ఆరా, సహకారానికి ఆదేశం



- జాతీయ స్థాయిలో పేరొందిన మహోత్సవం
- దర్గా మేనేజర్, తదితరులు సీఎంను భేటీ

# బీసీలకు 42% రిజర్వేషన్ కోసం రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం

- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాలతో పాటు మావోయిస్టు పార్టీ కూడా మద్దతు
- ఎంజీబీఎస్, జూబ్లీ బస్టాండ్లలో బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు



- కాంగ్రెస్ జీవో జారీ చేసినా, బిల్లు కేంద్రం వద్ద పెండింగ్
- రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం
- మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు, ఈటెల రాజేందర్ నిరసనలో భేటీ

## బీసీ బంద్ ..

### దీపావళికి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు



## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల జీతంలో కోత విధిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. "తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉంది. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ..

# సంపాదకీయం

## గాజా శాంతితో పాలస్తీనా ప్రభవించేనా

గాజాలో ఎట్టకేలకు శాంతివీచిక వీస్తోంది. హమాస్ చెరలో (బతికి) ఉన్న ఇజ్రాయెలీలు స్వగృహాలకు చేరుకున్నారు. ఇజ్రాయెలీ సైనిక దళాలు, వైమానిక సేన తమ పాశవిక దాడులను (ప్రస్తుతానికి) నిలిపివేశాయి. క్రూర ముట్టడిలో అల్లాడిపోయిన పాలస్తీనియన్లకు మళ్లీ ఆహారం, ఔషధాలు, ఇతర సహాయ సామగ్రి అందుబాటులోకి రావడం ఆరంభమయింది. ఈ శుభ పరిణామాలకు హర్షించని వివేకశీలురు ఈ ధరిత్రిపై ఎవరుంటారు? అయితే గాజాలో కాల్పుల విరమణ ఒక చిన్న ముందడుగు మాత్రమే అని సమస్త దేశాల ప్రజలకూ తెలుసు. సుస్థిర శాంతికి ఇంకా ఎన్నో అవరోధాలు ఉన్నాయి. కష్టసాధ్యమైన గమ్యమది. ఆ దిశగా ప్రస్థానం చాలా కఠినమైనది. ఈ వాస్తవమూ ప్రపంచ శాంతికాముకులు అందరికీ తెలుసు. గాజాకు శాంతి పునరాగమిస్తున్న వేళ, పాలస్తీనియన్లు%–యూదుల మధ్య ఘర్షణపై ముందుచూపుతో వ్యక్తం చేసిన భావాలు, అభిప్రాయాలు ఉన్న రెండు విశిష్ట పుస్తకాలను చదవడం తటస్థించింది. ఆ రెండూ 1980ల్లో ప్రచురితమయ్యాయి. విశాల దృక్పథంతో రాసిన పుస్తకాలవి. పాలస్తీనియన్ల–ఇజ్రాయెలీల ఘర్షణ గురించి నాలుగు దశాబ్దాలకు పూర్వం రచయితలు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకూ ఉపయుక్తమైనవి. వీటిలో మొదటిది దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు జో స్లోవో ఆత్మకథ. స్లోవో 1926లో లిథువేనియాలో జన్మించారు. 1930ల్లో యూరోప్‌లో యూదు వ్యతిరేక దమనకాండ తీవ్రమైనప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాకు వలసపోయి జోహాన్నెస్‌బర్గ్‌లో స్థిరపడింది. 1960ల్లో ప్రవాసానికి వెళ్లేదాకా స్లోవో ఆ నగరంలోనే నివసించారు. వర్ణ వివక్ష పాలన నుంచి విముక్తమైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివచ్చిన స్లోవో కొద్దికాలం నెల్సన్ మండేలా ప్రభుత్వంలో గృహ నిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. కేన్సర్ వ్యాధితో 1995లో మరణించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం చివరిదశలో ఆయన ఇటలీలో మిత్ర రాజ్యాల తరఫున పోరాడారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా సైనికుడుగా యూరోప్‌లో కొంతకాలం ఉన్నారు. 1946లో సైనిక విధుల నుంచి విడుదలైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివస్తూ ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడ ఒక కిబ్బుట్జ్ (సామూహిక జీవన గ్రామం)ను సందర్శించారు. టెల్ అవీవ్‌కు సమీపంలో ఉన్న కిబ్బుట్జ్ సామ్యవాద సమాజ జీవనశైలికి ప్రతిబింబంగా ఉందని స్లోవో అభిప్రాయపడ్డారు. కిబ్బుట్జ్‌లోని ఈ వెలుగునేకాకుండా చీకటి పార్శ్వాన్ని కూడా ఆయన గుర్తించారు.

బైబిల్ ఆదేశాలలో ఒకటి ఆ కిబ్బుట్జ్ వాసుల ఆలోచనలను బాగా ప్రభావితం చేస్తోందని స్లోవో రాశారు. పాలస్తీనా భూమిని మళ్లీ స్వాధీనం చేసుకోవడమనేది ప్రతి యూదు మతస్థుడి కర్తవ్యంగా ఉండాలన్నదే ఆ ఆదేశం. ఇరవయో శతాబ్ది పరిస్థితుల్లో ఆ ఆదేశానికి అర్థమేమిటి? పాలస్తీనాలో ఐదు వేల సంవత్సరాలకు పైగా నివసిస్తున్న వారినందరినీ పారద్రోలి ఆ భూమిని యూదు రాజ్యంగా చేసుకోవడమే. అంతిమంగా జరిగింది కూడా ఇదే కదా.

నేను చదివిన రెండో పుస్తకం– One Earth, Four or Five Worlds : Reflections on Contemporary History- లో కూడా పాలస్తీనా సమస్య గురించి సంక్షిప్త అయితే ప్రభావదాయక వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ పుస్తక రచయిత మెక్సికన్ కవి, నోబెల్ పురస్కార గ్రహీత, మన దేశంలో మెక్సికో రాయబారిగా పనిచేసిన ఆక్టావియో పాజ్. ఉభయ అమెరికా ఖండాలు, పశ్చిమాసియా, భారత్ చరిత్ర, సంస్కృతులపై విలువైన వ్యాసాలు ఉన్న పుస్తకమది. 1960ల్లోను, 1970ల్లోను పాలస్తీనియన్ గెరిల్లాలు ఇజ్రాయెల్ క్రీడాకారులను వధించారు, ఇజ్రాయెల్ పౌర విమానాలను హైజాక్ చేశారు. పాలస్తీనియన్ స్వయం నిర్ణయాధికార హక్కు కోసం పోరాడుతున్న పీఎల్ఓ, ఇతర మిలిటెంట్ బృందాలు పాల్పడిన ఈ చర్యలను పాజ్ ఏ మాత్రం సమర్థించలేదు. 'పాలస్తీనియన్లు అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఎటువంటి మినహాయింపు లేకుండా అసహ్యకరమైనవి. వారి విధానాల్లో మతోన్మాదం ఉన్నది. రాజీలేని మొండి వైఖరి లక్ష్యసాధనకు తోడ్పడుతుందా?' అని ప్రశ్నిస్తూ ఆయన ఇంకా ఇలా వ్యాఖ్యానించారు: 'అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఆమోదయోగ్యమైనవి కాకపోయినప్పటికీ స్వయం నిర్ణయాధికార హక్కుకై వారి డిమాండ్ పూర్తిగా న్యాయబద్ధమైనది'. ఈ పోరాటంలో ఎవరూ నిర్ణయాత్మక విజయాన్ని సాధించలేరు. యూదులు, పాలస్తీనియన్లు ఇరుగుపొరుగువారుగా ఉండి తీరక తప్పదు' అని పాజ్ స్పష్టం చేశారు. పాజ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న కాలంలో పాలస్తీనా సమస్యకు రెండు దేశాల పరిష్కారం సాధ్యమని ఎవరూ భావించలేదు. 1967లో తాము ఆక్రమించుకున్న ప్రాంతాన్ని వదిలివేసేందుకు ఇజ్రాయెల్ ససేమిరా అంగీకరించలేదు. 1967కు పూర్వపు సరిహద్దులతోనైనా ఇజ్రాయెల్‌ను గుర్తించేందుకు పీఎల్ఓ అంగీకరించడం లేదు. పాలస్తీనియన్ల, ఇజ్రాయెలీల మొండివైఖరి నీతిబాహ్యమైనది, ఆచరణ సాధ్యంకానిదని పాజ్ గర్హించారు. పాలస్తీనా సమస్యకు సైనిక పద్ధతుల్లో ఏ నాటికీ పరిష్కారం లభించదని ఆయన స్పష్టం చేశారు. సుస్థిర శాంతికి, సమన్యాయానికి ప్రాధాన్యమిచ్చే సూత్రబద్ధ రాజకీయ చర్చల ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కారం లభించగలదని ఆయన అన్నారు. యూదులకు వలే పాలస్తీనియన్లకు కూడా మాతృదేశాన్ని కలిగి ఉండే హక్కు ఉందని పాజ్ కరాఖండీగా చెప్పారు.

పాలస్తీనియన్లు, యూదుల మధ్య ఎడతెగని ఘర్షణకు శాశ్వత పరిష్కారం ఏమిటి? తమ సొంత దేశంగా చెప్పుకోగల మాతృభూమిని ఇరువురూ పొందడం మాత్రమేనని పాజ్ నొక్కి చెప్పారు. ఇది సత్యం. ఆ మెక్సికన్ కవి ఈ నిజాన్ని వక్కాణించిన పది సంవత్సరాల తరువాత 1990వ దశకం ప్రథమార్ధంలో పీఎల్ఓ, ఇజ్రాయెల్ ప్రభుత్వం ఓస్లో ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇజ్రాయెల్ అస్తిత్వ హక్కును పీఎల్ఓ గుర్తించగా పాలస్తీనియన్లకు గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని నిర్దిష్ట ప్రాంతాలు భాగంగా ఉండే ఒక దేశం అవసరమని ఇజ్రాయెల్ అంగీకరించింది. గత మూడు దశాబ్దాల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయంగా, ఆర్థికంగా మరింత శక్తిమంతమైన రాజ్యంగా పరిణమించడంతో పాటు ప్రాదేశికంగా విస్తరించింది. పాలస్తీనియన్లకు ఓస్లో ఒప్పందాలు అభయమిచ్చిన సొంత దేశం అనేది వారికి ఒక స్వప్నంగానే మిగిలిపోయింది. ఆ స్వప్న సాకారానికి అడుగడుగునా ఆటంకాలే. మాతృభూమి విముక్తికై పాలస్తీనియన్ల సమస్త ప్రయత్నాలు నిరర్థకమయ్యాయి. శాంతివాది అయిన ఇజ్రాయెల్ ప్రధానమంత్రి యితజాక్ రాబిన్‌ను జియోనిస్ట్ ఉగ్రవాది ఒకడు హతమార్చడంతో ఓస్లో ఒప్పందాలకు మొదటి చావుదెబ్బ వాటిల్లింది. ఆ వెన్వెంటనే వెస్ట్ బ్యాంక్‌కు ఇజ్రాయెలీ యూదుల వలసలు వెల్లువెత్తాయి. వలస వచ్చి స్థిరపడిన యూదులు పాలస్తీనియన్ల భూమిని స్వాధీనం చేసుకున్నారు. వారి చట్టవిరుద్ధ చర్యలకు ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా సహాయపడింది, ప్రోత్సహించింది, ఇతరత్రా మద్దతునిచ్చింది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లు ఇరుగు పొరుగు ప్రాంతాలు కాకపోవడమనే భౌగోళిక వాస్తవం పాలస్తీనియన్ల సొంత దేశం ఆవిర్భావానికి పూర్తిగా ఆటంకమయింది. కొత్తగా ఏర్పాటైన యూదు కాలనీలు పాలస్తీనియన్ల ఇక్కట్లను మరింతగా బాధాకరం చేశాయి. యూదుల నివాస సముదాయాలు ప్రబలిపోవడంతో వెస్ట్ బ్యాంక్ రెండు విభిన్న ప్రాంతాలుగా మారిపోయింది. ఒకదానిలో యూదులు సకల సౌకర్యాలతో ఇజ్రాయెల్ సైన్య సంపూర్ణ సంరక్షణలో సుఖదాయక జీవనాన్ని కొనసాగిస్తుండగా రెండో ప్రాంతంలో పాలస్తీనియన్లు నిత్యం వేధింపులు, హింసాత్మక దాడులకు గురవుతూ అభద్రతలో కునారిల్లిపోతుండడం జరిగింది. ఫలితంగా ఒకనాడు వర్ణవివక్ష రాజ్యమేలిన దక్షిణాఫ్రికాకు వెస్ట్ బ్యాంక్ ప్రతిబింబమైపోయింది. ఈ పోలిక పూర్తిగా న్యాయబద్ధమైనది.

యూదులు, పాలస్తీనియన్ల మధ్య ఘర్షణపై జో స్లోవో ఆలోచనలు చాలా దూరదృష్టితో చేసినవి. 1980ల్లో ఆక్టావియో పాజ్ వ్యాఖ్యల్లో బహుశా, అంతకంటే ఎక్కువ ముందుచూపు ఉన్నది. పాజ్ ఇప్పుడు సజీవుడై ఉండి ఉంటే హమాస్ చర్యలను తప్పక ఖండించేవారు. గతంలో పాలస్తీనియన్ గెరిల్లా పోరాటకారుల పద్ధతుల కంటే హమాస్ అనుసరిస్తున్న పద్ధతులు చాలా ఉన్మాదపూరితమైనవని, అత్యంత అసహ్యకరమైనవని మరెవ్వరి కంటే ముందుగానే అంగీకరించి ఉండేవారనడంలో సందేహం లేదు. అయితే, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా

# అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు.

జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని, ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్, తదితరులు ఉన్నారు

# బీసీ బంద్ ..

## దీపావళికి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్: బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరుతున్నారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాస్తున్నారు.

కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల జీతంలో కోత విధిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తా. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం" అని సీఎం అన్నారు.

హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్–2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధు వర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్ల పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదు.

తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ. 3కోట్లు తీసుకుని గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## అమెరికాలో రోడ్డుప్రమాదం.. మంచిర్యాలకు చెందిన తల్లి కుమార్తె మృతి



మంచిర్యాల నేరవిభాగం: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణలోని మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి.విఘ్నేష్‌కు.. స్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేష్‌తో పాటు ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విఘ్నేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

మొదటిపేజీ తరువాయి

జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# గతాన్ని మరచి మాట్లాడొద్దు

మొదటిపేజీ తరువాయి

ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'..: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు.

ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్ లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

"గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కోసం రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం

మొదటిపేజీ తరువాయి



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ శనివారం విజయవంతమైంది. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎంలతో పాటు మావోయిస్ట్ పార్టీ కూడా మద్దతు పలికాయి.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ ప్రత్యేక జీవో జారీ చేసినప్పటికీ, ఈ బిల్లు చట్టబద్ధత కోసం కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉంది. తెలంగాణలో బిల్లు పాసైనా కేంద్రం ఆమోదించకపోవడంతో చట్టబద్దత లేకుండా పోయిందని బీసీ జేఏసీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

నగరంలో నిరసనలు, ప్రయాణికులకు ఇబ్బందులు

హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ (మహాత్మా గాంధీ బస్ స్టేషన్) వద్ద తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బంద్‌లో పాల్గొన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్‌తో సహా పలు ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు నిలిచిపోయాయి. దీపావళి పండుగ, వారాంతపు సెలవులు ఉండటంతో బస్టాండ్‌లో బస్సులు నిలిచిపోవడం వల్ల ప్రయాణికులు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటీ శ్రీహరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఇతర నాయకులు నిరసన చేపట్టారు. రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు బీజేపీని డిమాండ్ చేశారు. బీసీ బంద్‌కు బీజేపీ మద్దతు ఇస్తూనే కేంద్రంలో వెనుకడుగు వేస్తుందని వారు ఆరోపించారు.

అంబర్‌పేటలో కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ర్యాలీలో నడుస్తుండగా హనుమంతరావు క్రిందపడిపోగా, కార్యకర్తలు పైకి లేపారు. అంబర్‌పేట చౌరస్తాలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, బంద్ విజయవంతమైందని, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించారని, రిజర్వేషన్ కల్పించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉన్నంతగా ఏ పార్టీకి లేదని తెలిపారు.

### బీజేపీ ఆరోపణలు, సవాళ్లు

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, బీసీల రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. బీసీలు 52 శాతం ఉంటే కాంగ్రెస్ పార్టీ 42 శాతం అని కాకి లెక్కలు చెబుతోందన్నారు. "నేను చెప్పేది అబద్ధం అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా" అని ఆయన సవాల్ విసిరారు. ప్రాంతీయ పార్టీలు ఒకే కుటుంబానికి చెందిన వారికే పదవులు ఇస్తాయన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు స్థానం దక్కలేదని, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారని తెలిపారు.

### రాష్ట్రవ్యాప్తంగా బంద్

ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో బీసీ జేఏసీ చేపట్టిన బంద్ విజయవంతమైంది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలు బంద్‌లో పాల్గొన్నాయి. కరీంనగర్ జిల్లా జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో, సికింద్రాబాద్‌లో మంత్రి కొండా సురేఖ మద్దతుతో బంద్ జరిగింది.



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 హైదరాబాద్

బీసీ ల కు 42% రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాలు తెలంగాణ బంద్ పిలుపు మేరకు శనివారం విద్యానగర్లో పాల్గొన్న నాయకులు భరత్, రాజ్ కుమార్, బీసీ నాయకులుతదితరులు 42%శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# బంద్ ఓయూలో విజయవంతం

**-లెఫ్ట్, దళిత, బహుజన, బిసి, స్వతంత్ర, జేఏసీలు, స్కాలర్స్, విద్యార్థులు**



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 హైదరాబాద్

జస్టిస్ ఫర్ బంద్ పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 18 వ తేదీన పిలుపులో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ లెఫ్ట్, దళిత, బహుజన, బిసి, స్వతంత్ర, జేఏసీలు, స్కాలర్స్, విద్యార్థులు ఆధ్వర్యంలో ఓయూ లోని అన్ని కళాశాలలో కార్యాలయాలు బైకాట్ చేసి ఆర్ట్స్ కళాశాల దగ్గర మానవహారం కార్యక్రమం నిర్వహించారు ఆ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ఐక్యత వర్ధిల్లాలని, బీసీలకు విద్యా ఉపాధి ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో అదేవిధంగా చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి తార్నాక చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఖాసిం, వైస్ ప్రిన్సిపల్ అసోసియేట్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు, ప్రొఫెసర్ రాములు, అసోసియేట్ ప్రొఫెసర్లు సి హెచ్ వెంకటేశ్వర్లు, భినవేణి రామ్ షెఫర్డ్ మాట్లాడుతూ సుమారుగా తెలంగాణ రాష్ట్ర జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉందని విద్య ఉపాధి ఉద్యోగాల్లో అదే విధంగా స్థానిక సంస్థల్లో చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలనే డిమాండు రాజ్యాంగబద్ధమైందని ప్రజాస్వామ్యబద్ధమైందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి 42 శాతం రిజర్వేషన్ల విషయాన్ని పార్లమెంటు వేదికగా ప్రస్తావించి పార్లమెంటులో చట్టం చేసి విధంగా ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో బిజెపి పార్టీపై ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యావత్తు బీసీ ప్రజలు వారి న్యాయమైన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, దళిత, బహుజన, బిసి, స్వతంత్ర, జేఏసీలు, స్కాలర్స్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో 42%శాతం బిసి బిల్లును వెంటనే అమలు చేయాలి


మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 ముస్తాబాద్



రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చిన నేపథ్యం పురస్కరించుకుని ముస్తాబాద్ మండలంలోని బిసి ఆధ్వర్యంలో బందును విజయవంతం చేసి నినాదాలు చేస్తూతూ మండల కేంద్రంలోని వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటుగా హెూటళ్లు దుకాణ సముదాయాలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు తదితర సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి సంఘీభావం జరిగింది.గ్రామంలో యువకులు, ప్రజలు నాయకులు వివిధ కుల సంఘాల ప్రజలు సంపూర్ణ బంద్ ప్రకటించడం నాయకులు వివిధ కుల సంఘాల ప్రజలు జరిగింది.మన హక్కు మన గౌరవం!బీసీ బంద్ అంటే కేవలం బంద్ కాదు,మన స్వరాన్ని వినిపించే ప్రజా ఉద్యమం.సమాజ సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంగా ముందుకు రావాలి!

## తెలంగాణ రాష్ట్రంలో 42%శాతం బిసి బిల్లును వెంటనే అమలు చేయాలి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చిన నేపథ్యం పురస్కరించుకుని గంభీరావుపేట మండలంలోని బిసి ఆధ్వర్యంలో బందును విజయవంతం చేసి నినాదాలు చేస్తూతూ మండల కేంద్రంలోని వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటుగా హెూటళ్లు దుకాణ సముదాయాలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు తదితర సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి సంఘీభావం జరిగింది.గ్రామంలో యువకులు, ప్రజలు నాయకులు వివిధ కుల సంఘాల ప్రజలు సంపూర్ణ బంద్ ప్రకటించడం నాయకులు వివిధ కుల సంఘాల ప్రజలు జరిగింది.మన హక్కు మన గౌరవం!బీసీబంద్ అంటే కేవలం బంద్ కాదు,మన స్వరాన్ని వినిపించే ప్రజా ఉద్యమం.సమాజ సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంగా ముందుకు రావాలి!

# రాష్ట్ర బంద్ కు మద్దతుగా రజక వృత్తిదాల సంఘ నిరసన

**బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలి పైళ్ళ ఆశయ్య**






మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 హైదరాబాద్

బిసి రిజర్వేషన్ ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని పైళ్ళ ఆశయ్య సూచించారు. ఈ మేరకు శనివారం బీసీ సంఘాలు నిర్వహించిన రాష్ట్ర బంద్కు మద్దతుగా రజక వృత్తిదారుల సంఘం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి మూలంగా అమలు కాకుండా న్యాయస్థానాల్లో నిలిచిపోయాయని దీనికి ప్రధాన సూత్రధారి కుట్ర దారి కేంద్ర బిజెపి సర్కారే అనీ తీవ్రంగా విమర్శించారు. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అందనివ్వ కుండా మొదటి నుంచి బిజెపి కుట్ర చేస్తుందని అన్నారు. మండల్ కమిషన్ నుంచి నేటి తెలంగాణ 42 శాతం బీసీ రిజర్వేషన్ల వరకు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బిజెపి వ్యవహరిస్తున్న తీరు మరొకసారి రుజువైందన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు, వివిధ వృత్తి సంఘాలు, బీసీ బందు విజయవంతం చేసినందుకు వారందరికీ అభినందనలు తెలియజేశారు. 9వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్లను చేర్చాలని, అఖిలపక్ష, పార్టీలు, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర సర్కారు పైన గ్రామస్థాయి వరకు ఈ ఉద్యమాన్ని తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

### 25 సంవత్సరాల వార్షికోత్సవం

అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయాబ్ హాల్ లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి మదర్ అధ్యక్షత తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం 25 ఏళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరై మాట్లాడారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఎన్నో పోరాటాలు నిర్వహించి ఎన్నో ఫలితాలు సాధించిందని వారు అభినందించారు. నేటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రజక వృత్తిదారులు కుల వృత్తుల పైనే అత్యధిక రజకులు జీవనం సాగిస్తున్నారని నేటికీ వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా తీవ్రంగా వెనుకబడి ఉన్నారని చెప్పారు. ప్రభుత్వాలు వారి సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ రజకులకు ప్రత్యేక రక్షణక చట్టం ఏర్పాటు, మోడ్రన్ ధోబి గాట్లకు నిధులు కేటాయించాలని, రజకుల వృత్తి స్థలాలకు హక్కు పత్రాలు కల్పించాలని, పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్ల ఏ,బి,సి,డి వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవి రమణ మాట్లాడుతూ చేతి వృత్తిదారులలో సేవా వృత్తిదారుల్లో ప్రధానమైన రజకులు ఉన్నారని వారి సంక్షేమ సామాజిక భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభకు ప్రజా సంఘాల నాయకులు ఎండి అబ్బాస్, ఆర్ వెంకట్ రాములు, టీ స్కైలాబ్ బాబు, ఆర్ శ్రీరామ్ నాయక్, అనగంటి వెంకటేష్, కోట రమేష్, ఉడుత రవీందర్, గుమ్మడి రాజు నాగరాజు, ఎం బాలకృష్ణ, సి మల్లేష్ ,జ్యోతి ఉపేందర్, సిహెచ్ వెంకట స్వామి, సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ కు మద్దతుగా ఆర్టీసీ క్రాస్ రోడ్డులో బైఠాయించిన బిఆర్ ఎస్ నాయకులు

**-బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాటకం ఎమ్మెల్యే ముఠా గోపాల్**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 హైదరాబాద్





బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడుతున్నదని ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ కు ముషీరాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ , బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముఠా జై సింహా, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నేతలు పల్లె రవికుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తదితర నేతలు ర్యాలీ నిర్వహించి రోడ్డు పై బైటాయించారు.

ఈ సందర్భంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం మాజీ మంత్రులు,ఎమ్మెల్యే ముఠా గోపాల్ బి ఆర్ ఎస్ పార్టీ బీసీ నేతలుమాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముచ్చ కుర్తి ప్రభాకర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సహాయం కోసం ఎదురుచూపులు కోమలో ఉన్న ట్రీట్మెంట్ కోసం నాలుగు ఐదు లక్షలు కావాలి అన్నారు నా భర్తను కాపాడండి

**-గూడెం గ్రామానికి చెందిన శివరాత్రి మధు కు భార్య సువర్ణ ముగ్గురు ఆడపిల్లలు నవ్య,రాణి,ప్రియాంక ఉన్నారు.**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 ముస్తాబాద్



వ్యవసాయేతర భూములు కానీ ఎలాంటి ఆస్తులు లేకపోవడంతో భార్య పిల్లలను సాదుకోవడం కోసం గల్ఫ్ దేశం వెళ్లగా కొన్ని నెలలకే ఆరోగ్యం క్షీణించి కోమా స్టేజ్ కి వెళ్లడం జరిగింది.మరో వారం రోజుల్లో అతనిని ఇండియాకు పంపిస్తున్నందున కరీంనగర్ ఆసుపత్రిలో సంప్రదింపులు చేయగా ఐదు నుంచి ఆరు లక్షల ఖర్చు పెడితే మామూలు స్థితికి వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్యులు తెలపడంతో ఆరు లక్షల రూపాయలు తెచ్చే స్తోమతలు కుటుంబ సభ్యులకు లేనందున ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.కావున ఆ ఆడపిల్లలను దృష్టిలో ఉంచుకొని మానవత దృక్పథంతో ఎవరికి తోచినంత సహాయం వారు చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

# బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు

**మందకృష్ణ మాదిగ**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 హైదరాబాద్



స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ నిర్వహించిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయటంలో భాగంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి లోయర్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి మంద కృష్ణ మాదిగ పూలమాల తో నివాళులర్పించి మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ సంఘాల నాయకులు ఇంజం వెంకటస్వామి మాదిగ, అందే రాంబాబు. టీవీ నరసింహారావు, ఎడవల్లి యాదయ్య, పల్లె నర్సింగరావు మాదిగ, బోట్ల పురుషోత్తం మాదిగ,చోటా రమేష్ మాదిగ,ప్రేమ్ మాదిగ (చిన్న), మ్యాతరి కృష్ణ మాదిగ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ నుండి ర్యాలీగా

**-ముషీరాబాద్**

**-బయలుదేరి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు చేరుకొని ఆర్టీసీ క్రాస్ రోడ్ లో రాస్తారోకో నిర్వహించారు**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 18 హైదరాబాద్



ఈ సందర్భంగా బీసీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వాద్దిరాజు రవిచంద్ర, మాజీ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, చింత ప్రభాకర్ ఎమ్మెల్యే, పలువురు మాజీ చైర్మన్ లు యువ నాయకుడు ముఠా జయసింహా, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజం మనందరిదీ బాధ్యత.

-లిగంజాయి,డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు,విద్యార్థులు భాగస్వామ్యం కావాలి.

-తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి



మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18 సిరిసిల్ల ప్రతినిధి

వీర్నపల్లి మండలం గర్జనపల్లి సీతారం నాయక్ తండాలో శ్రీ ధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మతుపదార్థాల వలన కలుగు అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి రహిత సమాజం %-% మనందరిదీ బాధ్యత" అని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించడంలో ప్రతి పౌరుడూ బాధ్యతగలవారిగా వ్యవహరించి,ఈమత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు, యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ ను వినియోగించడం వల్ల సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, అవసరమైతే సమయానుకూలంగా మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు, ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు.

అలాగే డ్రగ్స్ వినియోగం శారీరక నష్టాలకే పరిమితం కాకుండా మానసిక సమస్యలు, సామాజిక రుగ్మతలను కూడా పెంచుతుందని వివరించారు.

విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.గర్జనపల్లి గ్రామానికి చెందిన సీఐడీ ఎస్పీ రాంరెడ్డి భూక్య గారు శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ స్థాపించి సామాజిక సేవకార్యక్రమలు చేయడం అభినందనియమని ఎస్పీ తెలిపారు.ఎస్పీ వెంట సీఐడీ ఎస్పీ రాంరెడ్డి, శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ సభ్యులు, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బీసీ రిజర్వేషన్ 42 శాతం వెంటనే అమలు చేయాలి

మేకార్తీ దినపత్రిక అక్టోబంద 18 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపి గవర్నర్ కి పంపిన ఇంకా అమలు చేయకపోవడం దానికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బంద్ పిలుపు ఇచ్చిన సందర్భంలో జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు అఖిల పక్ష నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ పక్షాన బైక్ ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ భారత జోడో యాత్ర లో పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయం తీసుకోవడం మనకు తెలిసిన విషయమే అందుకు గాను రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట కట్టుబడి బీసీ రిజర్వేషన్ 42% అమలు చేయడం జరిగింది. అయినా కూడా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యసభలో కాని ,లోక సభ లో కాని బీసీ బిల్లు ఎందుకు ఆమోదించట్లేదని ప్రశ్నించారు? కేంద్ర ప్రభుత్వం తొందర్లో బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయకపోతే ఎక్కడికక్కడ బిజెపి ప్రభుత్వాన్ని అఖిలపక్షం ఆధ్వర్యంలో కట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బోట్ల నర్సింగరావు,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,బోట్ల శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి,మల్లేష్, సాదం జంపన్న,పత్తి నరేందర్,రఘు గౌడ్ ,రాజు, ప్రభాకర్, మరియు ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు అన్ని కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని బంద్ జయప్రదం చేశారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



నిందితుల వివరాలు

1 కెంచు శివశంకర్ తండ్రి కృష్ణ, వయస్సు 19 సంవత్సరాలు, నివాసం ముస్త్యాల, మండలం చేర్యాల2 సాల్లూరి సిద్ధి రాములు తండ్రి ఆంజనేయులు వయస్సు 20 సంవత్సరాలు, నివాసం ముస్త్యాల, మండలం చేర్యాల.నిందితుల వద్ద నుండి రికవరీ చేసిన వస్తువులు

మూడున్నర తులాల బంగారు నెక్లెస్

25 తులాల వెండి పట్టీలు కెటిఎమ్ బైక్

2 సెల్ ఫోన్లు.చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ తరిగొప్పుల నరసింహులు తండ్రి యాదయ్య, వయస్సు 50 సంవత్సరాలు, నివాసం ముస్త్యాల, మండలం చేర్యాల. అతను ఇంటికి తాళం వేసి వెళ్లగా తేదీ: 04-10-2025 నాడు రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి తన ఇంటిలో దొంగతనం చేసి బంగారు వస్తువులు, వెండి వస్తువులు దొంగలించుకుని పోయినారని ఫిర్యాదు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసిన చేర్యాల ఎస్ఐ నవీన్, కేసు పరిశోధనలో భాగంగా తేదీ: 17-10-2025 సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది చేర్యాల ఎస్ఐ నవీన్ మరియు సిబ్బందితో కలిసి ఎల్లమ్మ టెంపుల్ ఆవరణలో వాహనాలు తనిఖీ చేయుచుండగా పై నిందితులు ఇద్దరు బైకుపై వచ్చి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని విచారించగా దొంగతనము చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి పై వస్తువులు రికవరీ చేసి పై ఇద్దరి నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్, మరియు సిబ్బంది టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొముురవెల్లి మండలం బంద్ విజయవంతం

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18 కొమురవెల్లి ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



కొమరవెల్లి మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందును సంపూర్ణ మద్దతు తెలిపాలని కొమురవెల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో సంపూర్ణ మద్దతు తెలిపి బంద్ విజయవంతం చేయడం జరిగింది .మరియు గ్రామాల్లో స్కూళ్ల హెడ్మాస్టర్ కలిసి బీసీ బందుకు మద్దతు తెలుపుతూ స్కూల్ బంద్ చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన బంద్ చేయడం జరిగింది బీసీ బంకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కొమురవెల్లి మండల టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్లు పచ్చిమడ్ల స్వామి గౌడ్ భీమునిపల్లి కరుణాకర్ గొల్లపల్లి కిష్టయ్య పడిగారి మల్లేశం మరియు ముత్యం నర్సింలు గౌడ్ మెరుగు కృష్ణ గౌడ్ శ్రీధర్ ఆంజనేయులు శ్రీకాంత్ మహేష్ భానుచందర్ మల్లేశం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు అందరూ పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందచేసిన జింకల పర్వతాలు యాదవ్



మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుబ్బాక సిద్దవ్వ చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే జింకల పర్వతాలు యాదవ్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. సిద్దవ్వ కుటుంబ సభ్యులు జింకల పర్వతాలు యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు..

# ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక...

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



చేర్యాల డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..నూతన అధ్యక్షులుగా మంతెన చంద్రారెడ్డి,గౌరవ అధ్యక్షులుగా కడుదూరి మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బేజాడి అంజిరెడ్డి,ఉపాధ్యక్షులుగా ఉప్పల అశోక్ రాజు, కోశాధికారి గా మలిపెద్ది బాలలింగం సహాయ కార్యదర్శిగా గదరాజు రాజు,తాడూరి లింగం,సలహాదారులుగా పిల్లి ఆనంద్ ను ఎన్నుకున్నారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా హక్కుల పరిరక్షణకు,మీడియా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు...ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న రిపోర్టర్లకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేయడంతో పాటు చేర్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మొక్కలు నాటిన బిగ్ బాస్ 9 కాంటెస్టెంట్ మర్యాద మనీష్

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



మనీష్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో మొక్కను నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఒక్క గొప్ప ఆలోచన రాష్ట్రంలో గ్రీనరి శాతం పెరగడానికి కారణం అయింది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి భాధ్యత అన్నారు. రేపటి తరాల గురించి ఆలోచించి ప్రకృతి బావుండాలి మంచి ఆక్సీజన్ రావాలని మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ అభిమానులు అందరూ మొక్కను నాటి ఫోటో పంపాలని కోరడం జరిగింది.ఇందులో భాగంగా మిత్రులు అనన్య, చైతన్య, మారుతి ముగ్గురు మొక్కలు నాటలాని ఛాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, జమ్మికుంట కౌన్సిలర్ మొలుగు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో42 % బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలి



మండల యువజన నాయకులు

రేపటి రోజు చేపట్టబోయే బీసీ రిజర్వేషన్ల అమలుకై బీసీ సంఘాలన్నీ ఏకం కావాలని, రాష్ట్రవ్యాప్తంగా పిలుపుమేరకు, గంభీరావుపేట మండలంలో బీసీ సంఘాల రిజర్వేషన్ల కొరకై రేపటి బంధువు విజయవంతం చేయండి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకై తెలంగాణ సమాజమంతా మరోసారి తెలంగాణ ఉద్యమం లాగా ఉద్యమించాలని అన్ని రాజకీయ పార్టీలు అంగీకారం దీనికి మద్దతు ఇవ్వాలని రేపటి బందులో బీసీ సంఘాలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం,

# "సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి "

- "సిజెఐ పై జరిగిన దాడికీ నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అందోల్ లో నిరసన ర్యాలీ మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి"
- మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి .

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ డిమాండ్ చేశారు. ఈరోజు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు అందోల్ మండలం లో నిరసన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం , ధర్నా నిర్వహించడం జరిగింది. . ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళబుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి గారి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి గారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చుని. దేవుడు విషయంలోనే గవాయి గారు తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ ... ? అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి గారి మీద దాడి ఎందుకు చేశారో ...

# పత్రిక స్వేచ్ఛను హరించొద్దు అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది

- పత్రిక స్వేచ్ఛను హరించడం సరైనది

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్**



కాదని ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రభుత్వానికి, ప్రజల కు మధ్య వారధిలా పనిచేస్తున్న మీడియా రంగంపై పత్రిక విలేకర్లపై కుట్రపూరిత కేసులు సరైనది కాదని రాయికోడ్ మండలంలోని వివిధ పత్రిక విలేకర్లు అన్నా రు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఏపీ ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వల్లే సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై వరుస కుట్ర పూరిత చర్యలను ఖండిస్తూ శుక్రవారం రాయికోడ్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరాసన తెలిపారు. రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛను హరించడంపై కుట్ర ఉందన్నారు. కలానికి సంకెళ్లు వేయాలనే ప్రభుత్వ కుట్రలపై నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ ఆశాజ్యో తికి వినతి పత్రం అందించారు. విలేకర్లు పండరి, ప్రశాంత్, ఆనంద్, శ్రీనివాస్, జర్నలిస్టు సంఘా అధ్యక్షు డు విఠల్, సాయిరాం, రమేష్, మేతరి ప్రవీణ్, ఉన్నారు

# సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద. ఉద్రిక్తత

- బీసీ రిజర్వేషన్లకు



**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**

మద్దతుగా తలపెట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు సీపీఐ(ఎం) నేతల యత్నిచారు. ఈ క్రమంలో దిష్టిబొమ్మ తగలబెడుతుండగా అడ్డుకునేందుకు పోలీసుల యత్నించారు. ఈ సందర్భంలో సీపీఐ(ఎం) నాయకులకు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.

- తాడ్దాన్ పల్లి,లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలన.

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**

ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ను సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశు భ్రత పాటించాలని, పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో



స్వయంగా మాట్లాడి వారి చదువు, ప్రతిభా స్థాయిని తెలుసుకున్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రోజూ విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోషకాహార సమస్యల పరిష్కారం కోసం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సుల్తాన్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు . పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి .**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు ఇసుక కొరత రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థాయిని బట్టి వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయనిఅధికారులను అడిగి తెలుసుకున్నారు.

# కేతకి సంగమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న ఏఐసీసీ చీఫ్ సెక్రెటరీ

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**



ఝరాసంగం మండలంలోని కీతకి సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించుకున్న ఏఐసీసీ సెక్రెటరీ జారిత వారితో పాటు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ మాజీ ఎంపీపీ కోహిర్ షాకిర్ అలీ కొల్లూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేష్ జిరాపల్లి మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రుద్రయ్య స్వామి రవి స్వామి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బీసీ బంద్.

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**

జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు ,నాయకులు సంపూర్ణ మద్దతుగా బీసీ రిజర్వేషన్ల అమలుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పట్టణంలో మోటార్ సైకిళ్ళ పై తిరుగుతూ బంద్ కు సహకరించాల్సిందిగా దుకాణ దారులను వ్యాపారస్తులను కోరడంతో తమ తమ దుకాణాలను మూసి వేసి బంద్ కు మద్దతు తెలిపారు అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్లో 42% రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేసే దానికి నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తీరుపై బీసీ జేఏసీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్లో భాగంగా పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద నిరసన తెలిపారు ...ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



తట్టు నారాయణ ,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిములు ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,అమీత్ కుమార్ షికారి గోపాల్ ,బరూర్ దత్తాత్రి , శంకర్ సాగర్, రాజు శంకర్ బిసి జేఏసీ నాయకులు పెద్దగొల్ల నారాయణ హుగ్గెల్లి రాములు కొండా పురం నర్సిములు విశ్వనాథ్ యాదవ్ బిసి మైనారిటీ నాయకులు ఇమ్రాన్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్ సుధీర్ బండారి మాదీనం శివ ప్రసాద్ బిసి సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......

# బీజేపీ ధర్నా చేయడం సిగ్గుచేటు'.

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**



రిజర్వేషన్ అమలు చేయాలని బీజేపీ రోడ్డు మీదకొచ్చి రాస్తారోకో చేయడం సిగ్గుచేటని సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం నారాయణఖేడ్లో నాయకులు రమేశ్, ఆనంద్, పండరి, విశ్వనాథ్ నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రిజర్వేషన్ అమలు చేయాల్సిన బీజేపీ నిరసన చేయడం మూర?త్వం అని మండిపడ్డారు

# బీజేపీ ఎంపీలు ఇక్కడ "సై" అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక "నై" కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు.

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**

జహీరాబాద్ నియోజకవర్గం లోని మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్ డా.ఎ.ఎ. చంద్రశేఖర్ గారి ఆదేశాలతో బంధులో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు బస్ స్టాండ్ ఎదురుంగా బైఠాయించి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు...బీజేపీ ఎంపీలు ఇక్కడ "సై" అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక "నై" అంటున్నారని తీవ్రంగా విమర్శించారు...బీసీ బిడ్డల నోటివద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని హెచ్చరించారు..అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు..బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు కాంగ్రెస్ నాయకులు హుగ్గేల్లి.రాములు, ఖాజా భాయ్,ఏ.యం.సి డైరెక్టర్ శేఖర్,మాజీ కౌన్సలర్ లు శేఖర్ గారు, బెజగం సతీష్, మోతీరామ్ కాంగ్రెస్ నాయకులు గౌని శివకుమార్ నాయీమ్ భాయ్, గౌసోద్దీన్ మొయిజ్ గారు,చిన్నా విష్ణువర్ధన్ రెడ్డి , ఆయుబ్బువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# బీసీ బంద్లో పాల్గొంటూ కిందపడ్డ వీహెచ్ హనుమంతరావు

- BC బంద్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 18**



వి.హనుమంతరావు ప్రమాదవశాత్తు కిందపడ్డారు. అంబర్పేట్లో ర్యాలీ తీస్తుండగా బ్యానర్ కాళ్లకు చుట్టుకొని ముందుకు పడిపోయారు. పక్కనున్నవారు వెంటనే ఆయనను పైకి లేపారు. ప్రస్తుతం VH క్షేమంగా ఉన్నారు. మరోవైపు BC బంద్ నేపథ్యంలో HYD-విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వనస్థలిపురం ఆటోనగర్ వద్ద నేతలు రోడ్డుపై బైఠాయించడంతో కి.మీ మేర వాహనాలు నిలిచిపోయాయి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com